

సర్వే నెంబర్ 120/1 ప్రభుత్వ భూమిలో గతంలో కంటైనర్ ఏర్పాటు..ఫైల్‌ఫోటో..



ప్రభుత్వ భూమిలో కంటైనర్‌కి కబ్జాదారుల నిఘాకు సీసీ కెమెరాలు.. ఫైల్‌ఫోటో..

- గతంలో(2022) "నాట్ టు ఎంటర్ ఫేర్" ఆర్డర్‌తో 157 ప్రభుత్వ భూమిలో 4 అంతస్తుల భవనం..
- అప్పటి దుండిగల్ తహశీల్దార్ పద్మప్రియ సహకారంతో కబ్జాదారుడు "మీర్జా" కబ్జా..!
- రెవెన్యూ అధికారులు కౌంటర్ దాఖలు చేయక పోవడంతో విలువైన భూములు మాయం..
- తహశీల్దార్ కార్యాలయం చుట్టూ కబ్జాలపై జిల్లా రెవెన్యూ యంత్రాంగం మౌనం.! వాటాలే కారణమా.?


# పెన్ పవర్

10 YEAR ANNIVERSARY 2014 - 2024

తెలంగాణ రౌండప్

సోమవారం | 13 జనవరి 2025 | పేజీలు 8


- దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెం.120/1 లో కబ్జా..
- బీఆర్ఎస్ భవన్ వెనుక ఉన్న ఖాళీ స్థలంలో గతంలో సీసీ కెమెరాల పర్యవేక్షణలో కంటైనర్ ఏర్పాటు..
- పత్రికల్లో వచ్చిన కథనాలకు, స్థానికుల ఫిర్యాదులకి స్పందించి కంటైనర్ తొలగింపు..బాధ్యత ఏది..?
- తాజాగా సంక్రాంతి పండుగకి వరుస సెలవులు రావడంతో కంటైనర్ స్థానంలో బేస్మంట్ నిర్మాణం..
- హైకోర్టు ఆర్డర్ ఉందని ప్రభుత్వ భూమిలో వాహీద్ పేరుతో బోర్డు పెట్టిన కబ్జాదారుడు..
- గతంలోనూ సర్వే నెంబర్ 158,159 అండ్ 161 పట్టా భూమి పేరుతో సర్వే నెం.157 ప్రభుత్వ భూమి కబ్జా..
- మున్సిపల్ అధికారులు ముడుపుల అనుమతులు.. 2022లో రెవెన్యూ అధికారులు లంచాలతో సైలెంట్.
- "పెన్ పవర్" దినపత్రికలో వార్తలు వచ్చినప్పటికీ..! నాడు తహశీల్దార్ బేఖాతర్..నేటికీ చర్యలు నిల్..
- 'మీర్జా' కబ్జాపై కౌంటర్ దాఖలు చేశామన్న రెవెన్యూ..! రెండేళ్ళుగా చర్యలేవి కలెక్టర్ సార్..?
- నాట్ టు ఎంటర్ ఫేర్ నెంబర్:41715 ఆఫ్ 2022 ఆర్డర్‌తో సంబంధం లేని ప్రభుత్వ భూమిలో కబ్జా..
- దుండిగల్ రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై విజిలెన్స్ అధికారుల పర్యవేక్షణ ఉన్నట్టా..? లేనట్టా..?

-2లో

## అధికారుల అండ ఉంటే..!

# కబ్జాకు కాదేది అనర్హం..!

### సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో బేస్మంట్ నిర్మాణం..! హైకోర్టు ఆర్డర్ అంటూ బోర్డు..!

ప్రభుత్వ భూముల కబ్జాలపై రెవెన్యూ అధికారులు బహిరంగంగా బరితెగించి సహకరించడం పరిపాటిగా మారింది.. ఏదో ఒక బలమైన కారణం అడ్డు పెట్టుకుని, చట్టం తెలిసిన అధికారులు విధులకే కళంకం తెస్తున్నారు.. ప్రభుత్వ భూమిలో గతంలో కంటైనర్ ఏర్పాటు చేసి, సీసీ కెమెరాల పర్యవేక్షణలో కబ్జాలు చేస్తుంటే.. పత్రికల్లో వార్తలు వచ్చాకే రెవెన్యూ సిబ్బంది తొలగించారు.. ఇప్పుడు అదే స్థానంలో వహీద్ అనే వ్యక్తి హైకోర్టు ఆర్డర్ అంటూ దర్జాగా బేస్మంట్ నిర్మాణం చేపట్టడం గమనార్హం.. ఇదిలా ఉండగా తహశీల్దార్ కార్యాలయం వెనుక సమీపంలో గతంలో (2022)లోనూ సంబంధం లేకపోయినా సరే..! నాట్ టు ఎంటర్ ఫేర్" ఆర్డర్‌లు తెచ్చుకున్న కబ్జాదారులకు సహకరించే ధోరణితో ప్రభుత్వ భూములను అప్పనంగా కట్ట బెడుతున్నారు.. మరీ చేప్పాలంటే అవగాహనా రాహిత్యంగా పేర్కొన్న వచ్చు.. 2022లో మీర్జా అనే కబ్జాదారుడు పట్టా భూమి సర్వే నెంబర్ 158,159,161 పత్రాలు చూపించి "నాట్ టు ఎంటర్ ఫేర్" "హైకోర్టు" ఆర్డర్ తెచ్చుకుని..! సర్వే నెం.157 ప్రభుత్వ భూమిని కబ్జాచేసి అక్రమ నిర్మాణం పూర్తి చేసినా..! నేటికీ చర్యలు శూన్యం.. అదే స్థలంలో అంత కంటే ముందే రెవెన్యూ అధికారులు, పలుమార్లు పోలీసుల సహకారంతో కూల్చివేసిన స్థలమే.. అధికారుల ముడుపులకు అనుకూలంగా ప్రభుత్వ భూముల స్థితిగతులు మార్చడం విశేషం..మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, జనవరి 12:



గతంలో పెట్టిన కంటైనర్ తొలగించిన స్థలంలో శనివారం బేస్మంట్ నిర్మాణం..ప్రస్తుతం..




హైకోర్టు ఆర్డర్ ఉందంటూ ప్రభుత్వ భూమిలో బోర్డు పెట్టిన కబ్జాదారులు..

## అర్హులైన లబ్ధి దారులకు అందరికీ రేషన్ కార్డులు



- హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్లు... తొలి ప్రాధాన్యం ఎవరికో చెప్పిన మంత్రి పొన్నం
- ప్రతి నిరుపేదకూ ఇల్లు ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి
- స్థలం ఉన్నవారిని తొలుత ఎంపిక చేస్తామని వివరణ
- కొత్త రేషన్ కార్డుల జారీకి క్షేత్ర స్థాయిలో పరిశీలన

-4 లో


## నాడు అద్వానీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారు: విద్యాసాగర్ రావు

- మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు ఆత్మకథ ఉనిక పుస్తకావిష్కరణ
- ఆర్ఎస్ఎస్ నుంచి గవర్నర్ వరకు విద్యాసాగర్ రావు ప్రస్థానం
- కొన్నిసార్లు అధికార, విపక్షాలు కలిసి పనిచేయాల్సి ఉంటుందని వెల్లడి
- ఎన్టీఆర్ సాంస్కృతిక జాతీయ వాదం ఉన్న నేత అని కితాబు

-4 లో



# అధికారుల అండ ఉంటే..! కబ్జాకు కాదేది అనర్హం..!




సర్వే నెంబర్ 158,159,161 పట్టాభూమి పేరుతో.. 157 ప్రభుత్వ భూమిలో ఈ అక్రమ నిర్మాణం.. 2022 నాటి.. ఫైల్‌ఫోటో..









[ 3230 ]

IN THE HIGH COURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
THURSDAY ,THE TWENTY FOURTH DAY OF NOVEMBER TWO THOUSAND AND TWENTY TWO
:PRESENT:
THE HONOURABLE SMT JUSTICE LALITHA KANNEGANTI
WRIT PETITION NO: 41715 OF 2022

Between:
Mirza Tahir Beig, S/o Mirza Basir Beig
Petitioner

AND

1. The State of Telangana, rep by its Municipal Administration and Urban development departement Secretariat, Hyderabad.
2. The Gandimysamma municipality, Rep by its commissioner Medchal Malakajigiri district
3. The Tahasildar, Gandimysamma Dundigal Mandal, Medchal Malakajigiri Dist
4. The Revenue Inspector, Gandimysamma Dundigal Manal Medchal Malakajigiri district
5. The Station House Officer, Gandimysamma Dudigal mandal Medchal Malkajigiri District


Respondents

Petition under Article 226 of the Constitution of India praying that in the circumstances stated in the affidavit filed therewith, the High Court may be pleased to issue writ order or direction more particularly one in the nature of writ of mandamus declaring the action of the respondents in interfereing into the construction of the building and demolishing the part of the structures without issuing any notice and even though the building is constructing in accordance with the building permission granted by the respondent No. 2 vide letter No. 71758/DUNDI/1219/2021 dated 11.9.2021 in plot No. 20 extent 150 sq.yards in survey No. 158, 159 and 161/part situated at Dommarapochampally village, Dundigal Gandimysamma Municipality, Medchal Malkajigiri District without any deviations on the ground of government land in survey No. 157 as arbitrary and illegal and in violation of the principles of natural justice consequently to direct the respondents not to interfere in to the construction of the building as per the building permission;

IA NO: 1 OF 2022:

Petition under Section 151 CPC praying that in the circumstances stated in the affidavit filed in support of the petition, the High Court may be pleased to direct the respondents not to interfere into the construction of the building which is constructing without any deviations and accordance with the building permission granted by the respondent No. 2 vide letter No 71758/DUNDI/1219/2021 dated

మీర్జా బేగ్ తీసుకున్న హైకోర్టు ఆర్డర్‌కి, నిర్మాణానికి సంబంధం లేదు..



The petition coming on for hearing, upon perusing the Petition and the affidavit filed in support thereof and upon hearing the arguments of SRI GUDI MADHUSUDHAN REDDY Advocate for the Petitioner and GP FOR MCPL ADMN & URBAN DEV for the Respondent 1 and Sri B Jagan Madhav Rao (S.C.) for the Respondent 2 and GP for Revenue for the Respondents 3 & 4 and GP for Home for the Respondent 5, the Court made the following.

ORDER:

Learned counsel for the petitioner submits that the petitioner has purchased the subject property by way of a registered sale deed in the year 2017 and he has been in possession and enjoyment of the same and after obtaining permission, he is making constructions therein. He submits that earlier, when the respondents are interfering with his possession, the petitioner has filed a writ petition and thereafter, the respondents, after issuing a notice under Land Encroachment Act, have passed orders without giving any opportunity to the petitioner, the petitioner has approached this Court by filing W.P.No.9531 of 2021, wherein this Court has suspended the said proceedings.

In view of the orders passed in W.P.No.9531 of 2021, the respondents are directed not to interfere with the petitioner's construction activity until further orders.

Post this writ petition along with W.P.No.9531 of 2021 after obtaining necessary orders from the Honourable The Chief Justice.

SD/- G.SIREESHA
ASSISTANT REGISTRAR

//TRUE COPY//

SECTION OFFICER

To,
1. The Municipal Administration and Urban development departement State of Telangana Secretariat, Hyderabad.
2. The Commissioner Gandimysamma municipality, Medchal Malakajigiri district
3. The Tahasildar, Gandimysamma Dundigal Mandal, Medchal Malakajigiri Dist
4. The Revenue Inspector, Gandimysamma Dundigal Manal Medchal Malakajigiri district
5. The Station House Officer, Gandimysamma Dudigal mandal Medchal Malkajigiri District (1 to 5 by RPAD)
6. One CC to SRI. GUDI MADHUSUDHAN REDDY Advocate [OPUC]
7. Two CCs to GP FOR MCPL ADMN & URBAN DEV ,High Court at Hyderabad. [OUT]
8. Two CCs to GP FOR REVENUE, High Court at Hyderabad. [OUT]
9. Two CCs to GP FOR HOME, High Court at Hyderabad. [OUT]
10. One spare copy




## హైకోర్టు ఆర్డర్ ఉన్నది ఎక్కడ..? నిర్మాణం ఎక్కడ..?

దుండిగల్ మండలంలో 2022-23లో కబ్జాదారుడు "మీర్జా" హైకోర్టు నుండి తెచ్చుకున్న "నాట్ టు ఎంటర్ ఫేర్" ఆదేశాలు ఉన్నది సర్వే నెంబర్ ఎక్కడ..? కబ్జాదారుడు నిర్మించిన సర్వే నెంబర్ ఎక్కడ..? అధికారులు "లంచావతారులు" అనడానికి ఇదే నిదర్శనం.. దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 158, 159, 161 పట్టా భూమికి చెందినవి.. కబ్జాదారుడు ఆర్డర్ తెచ్చిందికూడా పట్టా భూమికే.. కానీ సదరు కబ్జాదారుడు ఆర్డర్‌కు సంబంధం లేని సర్వే నెంబర్ 157 ప్రభుత్వ భూమిలో అక్రమంగా పిల్లర్లు వేసిమరీ బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతుంటే..! పెన్ పవర్ దినపత్రికలో వార్తా కథనాలతో రెవెన్యూ యంత్రాంగం దృష్టికి తీసుకెళ్ళినా..! చేతులు ముడుచుకొని చోద్యం చూశారు.. అధికారులు హైకోర్టు ఆదేశాలు ధిక్కరించడం తప్పే కానీ..! కబ్జాదారుడు తెచ్చిన "నాట్ టు ఇంటర్ ఫేర్" ఆర్డర్ తెచ్చింది 158, 159, 161 పార్ట్ పట్టా భూమిలో.. నిర్మాణం చేపడుతున్నది 157 ప్రభుత్వ భూమిలో.. ఏ ప్రకారం కోర్టును ధిక్కరించినట్లు అవుతుంది..? కౌంటర్ వేశామనే సాకుతో కబ్జాదారునికి సహకరించే ధోరణితోనే రెవెన్యూ అధికారులు బహిరంగంగానే వ్యవహరించారు.. కంటెమ్ట్ పేరుతో అవగాహన లేకుండా ప్రజల ఆస్తులు కబ్జాలకు వదిలేస్తారా..?

- మొదటి పేజి తరువాయి

మేడ్చల్ జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి గ్రామ శివారు సర్వే నెం.120 ప్రభుత్వ భూమికి రక్షణ లేకుండా పోయింది.. మరోవైపు అధికారులకి చెప్పుకోవడానికి ఓ నాలుగు సాకులు..! లభిస్తే చాలు బతికేస్తరు..అక్రమార్కులు కోర్టులను తప్పుదోవ పట్టించి తెచ్చుకున్న ఆర్డర్‌లు ఉంటే చాలు..! కోట్లు విలువచేసే సంబంధం లేని ప్రభుత్వహభూములు సైతం కబ్జాదారులకి కట్టబెట్టేందుకే చూస్తున్నారు..దుండిగల్ మండలంలో భూ పరిరక్షణా విభాగమైన రెవెన్యూ యంత్రాంగం.. ప్రభుత్వ భూముల పరిరక్షణ సంగతి ఎలా ఉన్నా..! కబ్జాదారులకు కట్టబెట్టడంలో ఎంతకైనా బరితెగిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు.. అందులో దుండిగల్ గండిమైసమ్మ మండలం ప్రత్యేక స్థానం కైవసం చేసుకుంది అనడంలో అతిశయోక్తి కాదు.. ముఖ్యంగా కబ్జాదారులు అధికంగా ఒక సామాజికవర్గమే రాజ్యమేలుతోందని ఆరోపిస్తున్నారు. కబ్జాదారుల సామాజిక వర్గానికి చెందిన, అధికారులు విధుల్లో ఉంటే..! ఇక అంతే సంగతులు..! అంటూ విమర్శలు ఉన్నాయి.. సర్వే నెంబర్ 120 లో పలు సబ్ డివిజన్‌లుగా ఉండగా.. కబ్జాదారులు తమ తెలివితేటలతో వ్యవహరిస్తున్నారు..!120లో ఇప్పటికే జీవో ఎంఎస్ నెం.58, 59 జీవోల పట్టాలు ఉన్నాయని, ఒక పట్టా సర్టిఫికెట్ ఆధారంగా, పలు అక్రమ నిర్మాణాలకి చూపిస్తూ..! తమ చలాకీతనాన్ని ప్రదర్శిస్తున్నారు.. ఒకవర్గానికి చెందిన కబ్జాదారులు పాత రిజిస్ట్రేషన్ పేపర్‌లు పుట్టించి రిట్‌పిటిషన్‌లతో చకచకా నిర్మాణాలు, ఆఫీసులు ఏర్పరచుకున్నవి కూడా ఉన్నాయి.. దీనికి తోడు "నాట్ టు ఎంటర్ ఫేర్" ఆర్డర్‌లతో ప్రైవేటు భూమి పేరుతో కళ్ళ ముందే ప్రభుత్వ భూమిలో అక్రమ కట్టడాలకు పాల్పడుతుంటే కొందరు తహశీల్దార్‌లు సాకులు చెప్పడం అధికారుల వక్రబుద్ధికి నిదర్శనం..

## 2022-23 లోనూ "నాట్ టు ఎంటర్ ఫేర్" ఆర్డర్‌తో కబ్జాకు వదిలేసిన రెవెన్యూ..

పట్టా భూమికి నాట్ టు ఎంటర్ ఫేర్ హైకోర్టు ఆర్డర్ తీసుకున్న ఓ కబ్జాదారుడు ప్రభుత్వ భూమిలో పిల్లర్‌లు నిర్మించి నిర్మాణం చేపడుతుంటే..! అప్పటి (2022-23) తహశీల్దార్ పద్మప్రియ బహిరంగంగానే సహకరించారు..ఆర్డర్‌కి సంబంధం లేని ప్రభుత్వ భూమిని కబ్జాకు వదిలేసి రెండేళ్ళు గడిచినా..! నేటికీ చర్యలు తీసుకోకుండా సహకరించిన ఘటన దుండిగల్ గండిమైసమ్మ మండల రెవెన్యూ కార్యాలయంలో చోటు చేసుకుంది.. అదేంటో వివరంగా మరోసారి చూద్దాం.. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 158, 159, అండ్ 161 పార్ట్ పట్టాభూమి పేరుతో "మీర్జా" అనే కబ్జాదారుడు తన నిర్మాణానికి హైకోర్టు నుండి "నాట్ టు ఎంటర్ ఫేర్" ఆర్డర్‌ను తెచ్చుకున్నాడు.. సదరు ఆర్డర్‌తో సంబంధం లేని..! డి.పోచంపల్లి సర్వే నెంబర్ 157 ప్రభుత్వ భూమిలో పిల్లర్‌లతో శాశ్వత నిర్మాణం చేపడుతుంటే..! కబ్జాదారుని నుండి భారీమొత్తంలో ముడుపులు స్వీకరించిన రెవెన్యూ అధికారులు ఆర్డర్ ఉందని తాము జోక్యం చేసుకోలేమని మీడియాకి చెప్పడం అధికారుల లంచగొండితనానికి నిదర్శనం.. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమణకు కబ్జాదారుడు వేసిన స్కెచ్‌లో అధికారులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ఎవరికైనా అనుమానం రాక మానదు.. ప్రభుత్వ భూమిని పరిరక్షించేందుకు నియమించిన రెవెన్యూ అధికారులు అలసత్వంతో చేతివాటాన్ని ప్రదర్శిస్తున్నారు..

## సీసీ కెమెరాల ఏర్పాటుతో.. 120 ప్రభుత్వ స్థలం కబ్జాలు..!

దుండిగల్ గండిమైసమ్మ మండలం దొమ్మర పోచంపల్లి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ భూమిలో, బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం భవన్ వెనుక ఉన్న ప్రభుత్వ ఖాళీ స్థలంలో, గతంలో కబ్జాదారులు, కంటైనర్ పెట్టారు.. ప్రభుత్వ భూమిలో ఎవరెవరు, వచ్చి తమ కబ్జాలపై కన్నేస్తున్నారో, గమనిస్తున్నారో తెలుసుకునేందుకు.. సంబంధిత కబ్జాదారులు సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.. అయితే ఈ విషయం అధికారులకి తెలిసినా తెలియనట్లే ఉంటారు.. పత్రికల్లో వార్తలు వస్తేగాని పట్టించుకోరు.. సదరు కంటైనర్ తొలగింపులోనూ పేపర్‌లో వచ్చిన తర్వాతనే కంటైనర్ తీసేదినట్లు ఆరోపిస్తున్నారు.. మళ్ళీ శనివారం రాత్రి సర్వే నెంబర్ 120 ప్రభుత్వ స్థలంలో బేస్మంట్ నిర్మించి కనిపించకుండా మట్టితో కవర్ చేశారు.. హైకోర్టు ఆర్డర్ ఉందని కబ్జాదారులు ఓ బోర్డు పెట్టడం గమనార్హం.. ఏదో సామెత చెప్పినట్లు "పిల్లి గుడ్డిదైతే..దాని కళ్ళ ముందే ఎలుక నాట్యం చేస్తుందట" అలా తయారైంది రెవెన్యూ అధికారులు, కబ్జాదారుల తీరు.. కబ్జాదారులు ఇంతబహిరంగంగా కబ్జాలకు పాల్పడుతుంటే.. రెవెన్యూ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరించడం పలు అనుమానాలకు దారితీస్తుంది..



స్వామి వివేకానందకు నివాళులు అర్పిస్తున్న కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..



మహనీయునికి బౌరంపేట్ యువత నివాళులు..



స్వామి వివేకానందకు బీఆర్ఎస్ నేతల నివాళులు..

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు..

## మహనీయులు స్వామి వివేకానందకు నివాళులు అర్పించిన కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి..

## దుండిగల్ మున్సిపల్ పరిధి బౌరంపేట్‌లో స్థనిక పెద్దలతో కలిసి పూల మాల వేసిన కౌన్సిలర్..

దుండిగల్, పెన్ పవర్, జనవరి 12: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ, భౌరంపేట్‌లో స్వామీ వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.. బౌరంపేట్‌లోని ఆయన విగ్రహానికి స్థానిక కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.. కౌన్సిలర్‌తో పాటు స్థానిక బీఆర్ఎస్ నాయకులు విష్ణు, వివేకానందునికి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారతీయ యువతకు స్ఫూర్తిప్రదాత, దేశ ప్రతిష్టను విశ్వవ్యాపితం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అంటూ కౌన్సిలర్ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు.. స్వామి వివేకానంద జయంతి సందర్భంగా యువకులందరికి జాతీయ యువజన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వామి వివేకానంద తత్వాలు, బోధనలు, ఆలోచనలు భారతదేశానికి ఆయనిచ్చిన గొప్ప సంస్కృతి, సాంప్రదాయ

సంపద అంటూ స్వగర్వంగా పలికారు.. ఈ కార్యక్రమంలో భౌరంపేట్ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్.రవీందర్ రెడ్డి, మన్నె శేఖర్ ముదిరాజ్, ఫణి శర్మ, ఎస్.జివేందర్ రెడ్డి, కటకం విరేష్, ఎస్.శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీకాంత్, నాని రెడ్డి, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఐద్వా,సిఐటీయు,డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో.. సంక్రాంతి ముగ్గుల పోటీ..

## షాపూర్ నగర్ సిఐటియు ఆఫీసు దగ్గర నిర్వహించి విజేతలకు బహుమతుల అందజేత..





**కుత్బుల్లాపూర్, పెన్ పవర్, జనవరి 12:** సంక్రాంతి పండుగ పురస్కరించుకొని ఐద్వా, డివైఎఫ్ఐ సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.. షాపూర్ నగర్ సిఐటియు కార్యాలయం ఆవరణలో ఈ ముగ్గుల పోటీ నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేసినట్లు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కీలుకాని లక్ష్మణ్ తెలిపారు.. సంక్రాంతి పండుగ సందర్భంగా ఐద్వా, డివైఎఫ్ఐ, సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కమిటీల ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లో ఎన్.వి.భాస్కరరావు కార్మిక కేంద్రం సిఐటియు కార్యాలయం వద్ద, ఉదయం 10 గంటలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి

ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్షులు కీలుకాని లక్ష్మణ్, ఐద్వా కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షురాలు రావుల స్వాతి, మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రతి సంవత్సరం ఐద్వా డివైఎఫ్ఐ, సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో మహిళలకు ప్రతి ఏడాది ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ మహిళల మానసిక ఉల్లాసానికి వాళ్లలో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసం ఒక చిన్న ప్రయత్నం జరుగుతుందని అన్నారు.. మహిళలపై జరుగుతున్న హింస హత్యలు హత్యాచారాలకు వ్యతిరేకంగా సంఘటితంగా పోరాడాలని జనాభాలో సగభాగమైన మహిళలకు పురుషులతో సమానంగా అన్ని హక్కులు కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని అన్నారు.. ఈ ముగ్గుల పోటీలలో సంజయ్ గాంధీ నగర్, షాపూర్ నగర్, న్యూ షాపూర్ నగర్, కళావతి నగర్‌లకు సంబంధించిన మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ముగ్గుల పోటీని విజయవంతం చేశారు.. అనంతరం గెలుపొందిన వాళ్లకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది.. ఈ

కార్యక్రమంలో సిఐటియు ఇత్బుల్లాపూర్ మండల నాయకులు పసుల అంజయ్య మండల కోశాధికారి కుమ్మరి శీను, కరుణాకర్, మహిళా సంఘం మండలం నాయకులు జమున సిమ్రానీ, డివైఎఫ్ఐ కుత్బుల్లాపూర్ మండల అధ్యక్షులు ఆది నాగరాజు నాయకులు బి.శ్రీనివాస్, కే.సైదులు, మైసయ్య, మందాటి నవీన్, సిపిఎం పార్టీ మండల నాయకులు బి.సత్యం, జి.వెంకన్న పి.శంకర్, డి.కరుణాకర్, ముగ్గుల పోటీలకు న్యాయ నిర్నేతలుగా కే.లక్ష్మి సింధు, ఉమా పాల్గొన్నారు..

## నాడు అద్వానీని ఎన్టీఆర్ మెచ్చుకున్నారు: విద్యాసాగర్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:**మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు తన ఆత్మకథ ‘ఉనిక’ పుస్తకావిష్కరణలో సభలో ఆసక్తికర ప్రసంగం చేశారు. తాను గవర్నర్ గా వ్యవహరించిన కాలంలో ‘ఉనిక’ పుస్తకం రాశానని వెల్లడించారు. ఆర్ఎస్ఎస్ నుంచి గవర్నర్ వరకు తన ప్రస్థానం ఈ పుస్తకంలో పొందుపరిచానని వివరించారు. పాలక పక్షం, విపక్షం రాజకీయాలకు పోకుండా ఎప్పుడూ ప్రజల పక్షమే ఉండాలని స్పష్టం చేశారు. నేతల్లో సాంస్కృతిక జాతీయ వాదం ఉండాలని అభిలషించారు. నాడు బీజేపీ అగ్రనేత అద్వానీ రథయాత్ర వేళ ఎన్టీఆర్ అభినందనలు తెలిపారని, అశ్వమేధ యాగం చేస్తున్నారంటూ అద్వానీని మెచ్చుకున్నారని వివరించారు. ఎన్టీఆర్ తన సినిమాల ద్వారా కూడా బీసీ వాదాన్ని సమర్థంగా వినిపించారని కొనియాడారు. ఎన్టీఆర్ ట్యాంక్ బండ్ వద్ద బుద్ధ విగ్రహాన్ని కూడా ఏర్పాటు చేశారని విద్యాసాగర్ రావు పేర్కొన్నారు. అధికార, విపక్షాలు జాతీయ ప్రయోజనాల కోసం అయినా కొన్ని సందర్భాల్లో కలిసిపోవాలని సూచించారు. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఓ ప్రైవేటు బిల్లు పెడితే, విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఆయన మద్దతిచ్చారని, ఆ బిల్లు పాస్ అయిందని విద్యాసాగర్ రావు గుర్తుచేసుకున్నారు.

## అర్హులైన లబ్ధి దారులకు అందరికీ రేషన్ కార్డులు

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక విషయంలో స్థలం ఉన్నవారికే తొలి ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. రాష్ట్రంలో ప్రతీ పేదవాడికీ ఇల్లు ఇవ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్లను వేగంగా పూర్తిచేసి అర్హులకు అందజేస్తామని చెప్పారు. ఈమేరకు ఆదివారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, లోకల్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో మంత్రి సమీక్ష నిర్వహించారు.

ఇందులో ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, కొత్త రేషన్ కార్డుల జారీ ప్రక్రియపై చర్చించినట్లు సమాచారం. సమీక్ష అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఈ నెల 16 నుంచి 20 వరకు కొత్త రేషన్ కార్డుల దరఖాస్తులకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన జరుగుతుందని చెప్పారు. ఈ నెల 21 నుంచి అర్హులైన వారి వివరాలను డేటా ఎంట్రీ చేసి, 26 నుంచి కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తామని వివరించారు. జిల్లాల నుంచి హైదరాబాద్ కు వ లస వచ్చిన వారికి కూడా కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## హైడ్రా మంచిదే.. శభాష్ రేవంత్




**హైదరాబాద్ పెన్ పవర్:** తాను గవర్ గా ఉన్నప్పుడు ఐదుగురు ముఖ్య మంత్రులు తన కోసం వేయిట్ చేశారని.. కానీ సీఎం రేవంత్ రెడ్డిని రిసీవ్ చేసుకోవడం తన బాధ్యత అని మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు అన్నారు. ‘సాంస్కృతిక జాతీయ వాదం అందరిలో ఉంది.. పార్టీలు వేరు కావొచ్చు. ఎల్లంపల్లికి శ్రీపాద రావు పేరు పెట్టాలని డిమాండ్ చేసిందే బీజేపీ. వాజ్ పేయిని ప్రధాన మంత్రి అవుతావని నెహ్రూ అన్నారు. పాలక పక్షానికి, ప్రతిపక్షానికి పెద్దగా డిఫరెన్స్ లేదు.. అంబేద్కర్ ఎన్ని అవమానాలు ఎదుర్కొన్న భారత జాతిని వదిలిపెట్టలేదు. హైడ్రాసు అందరూ పొగుడుతున్నారు.. హైదరాబాద్ నగరాన్ని సుందరంగా నిర్మించుకోవాలని ముందుకు వెళ్లడం మంచిది. మూసీ నదీని ప్రక్షాళన చేయాలి’ అని సూచించారు.

# మూడేళ్ల తర్వాత కేసీఆరే సీఎం.. అప్పుడు ఎవరిని వదలం: ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్ పెన్ పవర్:**మూడేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ తెలంగాణ సీఎం అవుతారని బీఆర్ఎస్ నేత, హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి జోస్యం చెప్పాడు. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పార్టీ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తోన్న అధికారులను ఎవరిని వదిలిపెట్టమని హెచ్చరించాడు. అధికారంలో ఉన్న పదేళ్లు పోలీసులకు కేసీఆర్ ఏం తక్కువ చేశాడని కౌశిక్ రెడ్డి ప్రశ్నించాడు. ఆదివారం (జనవరి 12) ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం హాట్ హాట్ సాగింది. కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఈ సమీక్షలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డుకున్నాడు.

“నువ్వు ఏ పార్టీలో గెలిచి, ఏ పార్టీలోకి వెళ్లావు. అసలు నీది ఏ పార్టీ” అంటూ కౌశిక్ రెడ్డి నిలదీశాడు. దీంతో ఎమ్మెల్యేలు సంజయ్, కౌశిక్ రెడ్డి మధ్య వాగ్వాదం చోటు చేసుకుని పరస్పరం తోసుకున్నారు. పోలీసులు కౌశిక్ రెడ్డిని బయటకు లాకెళ్లారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్



రెడ్డి బయట మీడియాతో మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి నిధులు అడిగితే దౌర్జన్యం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. నా హుజురాబాద్ నియోజకవర్గంలో 50 శాతమే రుణమాఫీ జరిగింది. మిగితా 50 శాతం రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశానని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 18,500 దళిత కుటుంబాలకు దళిత బంధు ఇచ్చామని.. పెండింగ్ లో ఉన్న రెండో విడత దళిత బంధు నిధులు కూడా ఇవ్వాలని కోరానని అన్నారు. మీరు బెదిరిస్తే భయపడేవాళ్లు ఎవరు లేరని.. రైతుల పక్షాన కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా రైతులకు రూ.15 వేల రైతు భరోసా ఇవ్వాల్సిందేనని ఢిమాండ్ చేశారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కాంగ్రెస్ కు అమ్ముడుపోయారని.. ఎమ్మెల్యే పదవి సంజయ్ కి కేసీఆర్ పెట్టిన భిక్ష అని.. దమ్ముంటే సంజయ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని సవాల్ విసిరారు.

## ఇలాంటి ఘటన ఎప్పుడు చూడలే.. కౌశిక్ రెడ్డిపై ఉత్తమ్ ఫైర్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్‌ల వాగ్వాదంపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా సమీక్ష సమావేశం లో కౌశిక్ రెడ్డి ప్రవర్తన హేయనియమని.. కౌశిక్ రెడ్డి తీరు సరైందని కాదని మండిపడ్డారు. తన ఇన్నేళ్ల రాజకీయ జీవితంలో ఇలాంటి సంఘటన ఎప్పుడు చూడలేదని అసహనం వ్యక్తం చేశారు. ఇది పార్టీలకతీతంగా జరిగిన అధికారిక సమావేశం. ఈ మీటింగ్ కు అన్ని పార్టీల వారిని మేమే ఆహ్వానించామని తెలిపారు. అయితే, దీనిని సమావేశాన్ని డైవర్ట్ చేయడానికి జరిగిన కుట్రగా భావిస్తున్నామని లేదంటే రాజకీయ కారణాలతో ఇలాంటి చర్యలకు దిగినట్లు అనుమానం ఉందన్నారు. ఏదేమైనా జిల్లా రివ్యూ మీటింగ్ లో ఈ రోజు జరిగిన సంఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం (జనవరి 12) జరిగిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా సమీక్ష సమావేశం హాట్ హాట్ సాగింది.

కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన జిల్లా కలెక్టరేట్ లో జరిగిన ఈ సమీక్షలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతుండగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అడ్డుకున్నాడు. “నువ్వు ఏ పార్టీలో గెలిచి, ఏ పార్టీలోకి వెళ్లావు. అసలు నీది ఏ పార్టీ” అంటూ కౌశిక్ రెడ్డి నిలదీశాడు. దీంతో ఎమ్మెల్యేలు కౌశిక్ రెడ్డి, సంజయ్ మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రుల ముందే ఇద్దరు ఎమ్మెల్యేలు ఒకరిని ఒకరు తోసుకున్నారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సమావేశం నుండి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి బయటకు లాకెళ్లారు. కౌశిక్ రెడ్డి, సంజయ్ ల వాగ్వాదంతో సమావేశంలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది.

## తిరుమల శ్రీవారిలో హుండీలో బంగారం చోరీ.. టీటీడీ ఉద్యోగి చేతివాటం

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలలో టీటీడీ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి చేతివాటం చూపించాడు. ఏకంగా శ్రీవారి హుండీలోనే దొంగతనానికి పాల్పడ్డాడు. ఆదివారం ( జనవరి 12, 2025 ) శ్రీవారి హుండీలోని 100 గ్రాముల గోల్డ్ బిస్కెట్ ట్రాలీలో దాచి తీసుకెళు తుండగా పట్టుకున్నారు విజిలెన్స్ అధికారులు. దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అగ్రిగోస్ కి చెందిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి పెంచలయ్యగా గుర్తించారు పోలీసులు. పెంచలయ్యను అదుపులోకి తీసుకున్న విజిలెన్స్ అధికారులు తిరుమల పోలీస్ స్టేషన్లలో ఫిర్యాదు చేశారు.

### తిరుమల బాలాజీనగర్ వినాయక ఆలయంలో చోరీ

తిరుమలలోని బాలాజీనగర్ వినాయక ఆలయంలో చోరీ జరిగింది. ఆలయంలోని హుండీ నుంచి నగదు దొంగలించారు దుండగులు. హుండిలోని నగదు ఎత్తుకెళ్లిన దుండగులు.. ఖాళీ హుండీలను ప్రక్కనే వున్న కమ్యూనిటీ హాల్ వద్ద వదిలేసి వెళ్లారు.కమ్యూనిటీ హాల్ లో హుండీలను తీసుకెళ్లి చోరీకి పాల్పడినాట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై ఆలయ అధికారులు ఫిర్యాదు చేయటంతో కేసు నమోదు చేసిన పోలీసులు సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా దొంగల కోసం గాలింపు చేపట్టారు.

ఇటీవలే వైకుంఠ ద్వార దర్శన టోకెన్ల జారీ కేంద్రాల దగ్గర తొక్కిసలాట జరగటం.. శనివారం ( జనవరి 11, 2025 ) భక్తులపైకి అంబులెన్స్ దూసుకెళ్ళటం.. ఇవాళ ( జనవరి 12, 2025 ) తిరుమలలో వరుస దొంగతనాలు జరగటం పట్ల శ్రీవారి భక్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.


# పాపాలు పోగొట్టుకునేందుకే కుంభమేళాకు వెళతారు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఈ నెల 13 నుంచి 40 రోజులపాటు ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్‌లో జరగనున్న కుంభమేళాపై కాంగ్రెస్ పార్టీ నేత ఉదిత్ రాజ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కుంభమేళాకు వెళ్లే వాళ్లంతా పాపాలు చేసిన వారే అన్నట్లుగా ఆయన వ్యాఖ్యానించారు. చేసిన పాపాలను పోగొట్టుకునేందుకే కుంభమేళాకు వెళుతుంటారని ఉదిత్ రాజ్ పేర్కొన్నారు. కుంభమేళాకు వెళ్లి కోరికలు కోరుకునే వారివి స్వార్థంతో కూడుకున్నవని పేర్కొన్నారు. పాపాలు కడుక్కునేందుకు హిందువులు కుంభమేళాకు వెళ్తారు అంటూ ఆయన వ్యాఖ్యానించారు. సదరు కాంగ్రెస్ పార్టీ నేత చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఆయన వ్యాఖ్యానించారంటూ పలువురు పేర్కొంటున్నారు. గతంలో ఎంఐఎం పార్టీకి చెందిన నేతలు ఇదే తరహాలో మాట్లాడారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నేతలు అలా మాట్లాడడం ద్వారా హిందువుల మనోభావాలను దెబ్బతీస్తున్నారని హిందూ సంఘాలు, ధార్మిక సంఘాల నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కుంభమేళాకు ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాలకు చెందిన హిందువులు సుమారు 40 కోట్ల మంది హాజరవుతారని అంచనా వేస్తున్నారు. ఈ జాబితాలో సినీ, వ్యాపార, క్రీడారంగానికి చెందిన ప్రముఖులు కూడా ఉంటారు. వీరంతా కుంభమేళాకు వెళ్లి స్నానాలు ఆచరించడం ద్వారా తమ వ్యక్తిని చాటుకుంటారు. ఇందుకోసం ఉత్తరప్రదేశ్ లోని యోగి సర్కారు భారీగా ఏర్పాటు చేసింది. కోట్లాది రూపాయల విచ్చించి మరి అనేక సౌకర్యాలను కల్పించింది.

తొలి స్నానం సోమవారం ప్రారంభం కావడం ద్వారా కుంభమేళా ప్రారంభమవుతుంది. కుంభమేళా ప్రారంభం కావడానికి కొద్దిగా గంటల ముందే ఈ తరహా వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ నేత చేయడం ద్వారా వివాదం రేగుతోంది. ఈ తరహా వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీయడంతో పాటు మతపరమైన వివాదాలకు దారి తీసేందుకు కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారంటూ పలువురు హిందువులు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. మనోభావాలను గుర్తించి గౌరవించాల్సిన నాయకులు ఈ తరహా అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం ఎంతవరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నేత ఉదిత్ రాజ్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి ఫైర్ అవుతోంది. హిందువులకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకమన్న విషయం మరోసారి స్పష్టమైందని పేర్కొంది. కుంభమేళాపై అనవసర మైన వ్యాఖ్యలు చేయవద్దంటూ బిజెపి నాయకులు హితవు పలికారు. ఈ తరహా వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ ఏమి ఉద్దేశించి చేస్తుందో అర్థం కావడం లేదంటూ ధార్మిక సంఘాల ప్రతినిధులు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్ రాజ్ వేదికగా జరగనున్న కుంభమేళాకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. కోట్లాది రూపాయలు వెచ్చించి సౌకర్యాలను కల్పించింది. కుంభమేళాకు వచ్చే భక్తుల కోసం తాత్కాలిక టెంట్లను ఏర్పాటు చేసింది. పటిష్ట నిఘాను ఏర్పాటు చేసింది. నీటిలో పనిచేసే డ్రోన్లను వినియోగిస్తోంది. వేలాదిమంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేసింది. కొన్ని పదుల సంవత్సరాల తర్వాత ఒకసారి వచ్చే కుంభమేళా కావడంతో యోగి ప్రభుత్వం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అనుగుణంగా ఏర్పాట్లను పూర్తి చేసింది. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ నేత ఈ తరహా వ్యాఖ్యలు చేయడం సంచలనంగా మారింది.

# మళ్లీ జన్మ ఉంటుందని నమ్మే దేశాలేవో తెలుసా?



**హైదరాబాద్ పెన్ పవర్:** మనిషి జన్మ చాలా అమూల్యమైనదని.. ఎన్నో జన్మల పుణ్యఫలమే మానవ జన్మ అని చాలామంది చెబుతారు. ఇదే సమయంలో ఒకసారి మరణించిన వ్యక్తికి మరో జన్మ ఉంటుందని.. ఈ జన్మలో చేసి పాపపుణ్యాల ఫలితంగా వచ్చే జన్మ ఆధారపడి ఉంటుందని చెబుతుంటారు. ఈ జన్మలో మనిషిగా పుట్టినవారు వచ్చే జన్మలో అలానే పుడతారని చెప్పలేమని అంటుంటారు. ఈ సిద్ధాంతాలను చాలా మంది నమ్ముతుంటారు. మరికొంతమంది మాత్రం.. దేవుడు మనిషి సృష్టించాడు.. అతడు దేవునియందు భయ భక్తులు కలిగి నడుచుకుని, పాప విమోచన పొంది, దేవునిలో రక్షణ పొందితే.. ఆయన రెండో రాకడ అనంతరం ఆయనతో పరలోకానికి చేరతారాని.. లేదా, స్వర్గానికి వెళ్తారని.. పాపాలూ చేసిన వారు నిత్యాగ్ని.. లేదా, నరకానికి వెళ్తారని చెబుతారు.

స్వర్గంలో లేదా పరలోకంలో నిత్య సంతోషం ఉంటుందని.. దేవునితోనే సహవాసం చేస్తారని కొంతమంది చెబుతారు. ఇక నరకంలో.. నిత్యాగ్ని ఉంటుందని.. అక్కడ ఏడ్పులు, పండ్లు కొరుకుటయు ఉంటాయని అంటారు. అక్కడ అగ్ని ఆరదు.. పురుగు చావదని అంటారు. ఇలా మనిషి మరణించిన తర్వాత పరిస్థితిపై రకరకాల విశ్లేషణలు, రకరకాల నమ్మకాలు ప్రాచుర్యంలో ఉన్నాయి! ఇక ఇంకొంతమది అయితే... మనిషి మరణించిన తర్వాత మట్టిలో కలిసి పోతాడని.. అతడి జీవితం అక్కడితో ఆఖారని.. స్వర్గం – నరకం, పునర్జన్మ అనేవి అంతా అవాస్తవం అని, అవి భ్రమలు మాత్రమే అని కొట్టి పారేస్తుంటారు. అయితే... పలు ప్రాంతాల్లో జనం మాత్రం పునర్జన్మలను బలంగా నమ్ముతారు.. మనిషి మరో జన్మ ఉందని విశ్వసిస్తారు.

అవును... ఈ ప్రపంచంలోని కొన్ని దేశాల్లో పునర్జన్మ ఉందని.. మనిషి మళ్లీ జన్మిస్తాడని చాలా బలంగా నమ్మే దేశాలు చాలానే ఉన్నాయి. ఆ జాబితాలో ఉన్న టాప్ దేశాలను ఇప్పుడు చూద్దాం...! ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్ లో ఉంది మన పొరుగున ఉన్న బంగ్లాదేశ్. ఇక్కడ ఉన్న జనాభాలో సుమారు 98.8 శాతం మంది మరోసారి జన్మ ఉంటుందని బలంగా నమ్ముతారంట. తాజాగా వరల్డ్ వేల్యూస్ సర్వే ఈ విషయాలు వెల్లడించింది. బంగ్లాదేశ్ తర్వాత మొరాకో దేశం కూడా మళ్లీ జన్మ ఉంటుందని నమ్ముతుందని చెబుతున్నారు.

# మేకగూడలో బేకరీపై ఫుడ్ సేఫ్టీ రైడ్స్..14లక్షల విలువైన ఎక్స్‌పైరీ ఐటమ్స్ సీజ్




**హైదరాబాద్ పెన్ పవర్:** రంగారెడ్డి జిల్లాలో ఫుడ్ సేఫ్టీ పెద్ద ఎత్తున తనిఖీలు చేపట్టారు. జిల్లా పరిధిలోని బేకరీలపై దాడులు చేశారు. కాలం చెల్లిన బేకరీ ఫుడ్స్ ను సీజ్ చేశారు. రంగారెడ్డి జిల్లా మేకగూడలోని హేమాంక్షి బేకర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ పై ఫుడ్ సేఫ్టీ దాడులు చేశారు. బేకరీలో ఎక్స్ పైర్ అయిన ఐటమ్స్ వాడుతున్నట్టు గుర్తించారు. దాదాపు 14 లక్షల రూపాయలు విలువ చేసే కాలం చెల్లిన ముడి సరుకులు సీజ్ చేశారు. హేమాంక్షి బేకరీ నుంచి బేకరీ పదార్థాలను దేశ విదేశాలకు సప్లయ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అపరిశుభ్రంగా ఉన్న కిచెన్ లో బేకరీ ఫుడ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించారు. ఈ తనిఖీల్లో FSSAI నిబంధనలకు విరుద్ధంగా 9 క్వింటాళ్ళ కోకో పౌడర్, 165 కిలోల గ్లిజరా మోనోస్టిరేట్, 170 కేజీల కేక్ జెల్, 360 కేజీలలో హైడ్రోజనేటెడ్, వెజిబేటబుల్ ఫ్యాడ్, 375 కిలోల మిల్క్ పౌడర్ లతో పాటు కాలం చెల్లిన ముడి సరుకులు నిల్వ ఉంచినట్లు గుర్తించారు. బేకరీపై కేసు నమోదు చేశారు ఫుడ్ సేఫ్టీ అధికారులు. ఇటీవల కాలంలో హైదరాబాద్ మహానగరంతోపాటు చుట్టు పక్కల ప్రాంతాల్లో కూడా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీ చేస్తున్నారు.. అధికారుల తనిఖీల్లో రెస్టారెంట్లు, హోటళ్లు, బేకరీల్లో ఆహార నాణ్యతా లోపం స్పష్టంగా కనిపిస్తోంది. క్కువ కాలం నిల్వ ఉంచిన చికెన్, మటన్లతో ఫుడ్ తయారీ, అపరిశుభ్రమైన కిచెన్లలో ఆహార పదార్థాల తయారీతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. ఇటీవల వెలుగు చూసిన ఘటనలతో నగర వాసులు బయటి ఫుడ తినాలంటేనే జంకుతున్నారు.

# హయత్ నగర్‌లో అగ్ని ప్రమాదం..




**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ హయత్ నగర్ లోని ఓ పాత ఇంట్లో అగ్ని ప్రమాదం జరిగింది. సంక్రాంతి పిండి వంటలు చేస్తుండగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. హయత్ నగర్ లో గత కొంతకాలంగా ఓ పాత ఇంట్లో వృద్ధ దంపతులు అద్దెకు ఉంటున్నారు. పండుగ సందర్భంగా పిండి వంటలు చేస్తుండగా గ్యాస్ లీక్ కావడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలను ఆర్పేందుక దంపతులు ప్రయత్నించినా అదుపులోకి రాలేదు. మంటలు అదుపులోకి రాకపోవడంతో స్థానికులను పిలిచారు దంపతులు. స్థానికులు మంటలు ఆర్పేందుకు తీవ్ర ప్రయత్నం చేసి.. ఫలితం లేకపోవడంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలు ఆర్పేశారు. స్థానికుల అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

# బయటికి వెళుతున్నారా... సీక్రెట్ కెమెరాలను గుర్తించండి ఇలా!




హైదరాబాద్ పెన్ పవర్:రోజురోజుకూ టెక్నాలజీ పెరుగుతున్నట్లే వాటి వాడకంతో సమస్యలు సైతం పెరుగుతున్నాయి. ముఖ్యంగా పరిసరాల్లో కలిసిపోయేలా ఉండే అతిచిన్న రహస్య కెమెరాలతో మన జీవితాలకు ప్రైవసీ ముప్పు పొంచి ఉంది. ఎక్కువగా హోటళ్లలో దిగే టూరిస్టులను ఈ సమస్య తీవ్రంగా వేధిస్తోంది. అయితే కాస్త తెలివిగా వ్యవహరిస్తే సీక్రెట్ కెమెరాలను గుర్తించడం సులువే. అదెలాగో తెలుసుకుందాం.

**కళ్లతో స్కానింగ్**

హోటల్ గదిలోకి వెళ్లగానే గదిని మొత్తం తనిఖీ చేయండి. బాత్రూంలో, బెడ్రూంలో, వరండాలో అసాధారణంగా ఏమైనా వస్తువులు ఉన్నాయా అని పరిశీలించండి. ఉండాల్సిన చోట కాకుండా మరో చోట వాటిని పెట్టారా అని చూడండి.

**సీక్రెట్ కెమెరాలు అమర్చే ప్రదేశాలివే...**

రోజువారీ వస్తువుల్లో కలిసిపోయేలా స్పై కెమెరాలను కేటుగాళ్లు అమరుస్తుంటారు. అందుకే లైట్లు, ఫొటో ఫ్రేమ్ లను పరిశీలించండి. అద్దాల వెనకాల, విద్యుత్ పరికరాలు, స్మోక్ డిటెక్టర్ల లోపల ఉన్నాయేమో చూడండి.

**ఫ్లాష్ లైట్ వాడండి**

గది మూలల్లో సీక్రెట్ కెమెరాలు ఉన్నాయో లేదో ఫ్లాష్ లైట్ వేసి చూడండి. ఫ్లాష్ లైట్ వెలుతురులో సీక్రెట్ కెమెరాల్లోని లెన్సులు సాధారణ వస్తువులకన్నా భిన్నంగా పరావర్తనం చెందుతూ కనిపిస్తాయి.

**ప్రత్యేక యాప్ లు ఉపయోగించండి**

రహస్య కెమెరాల్లోంచి వెలువడే ఇన్ఫ్రారెడ్ కాంతిని గుర్తించే స్మార్ట్ ఫోన్ యాప్ లు చాలా ఉన్నాయి. వాటిని ఉపయోగిస్తూ గది మొత్తాన్ని స్కాన్ చేయండి.

**ఆర్ఎఫ్ డిటెక్టర్**

సీక్రెట్ కెమెరాల నుంచి వెలువడే వైర్ లెస్ సిగ్నల్స్ ను గుర్తించేందుకు పోర్టబుల్ రేడియో ఫ్రీక్వెన్సీ (ఆర్ ఎఫ్) డిటెక్టర్ ను వాడండి. ఇవి కెమెరా పరికరాల్లోని ఫ్రీక్వెన్సీలను గుర్తిస్తాయి.

**వైర్లు లేదా కేబుళ్లు**

గదిలో అనవసరంగా వైర్లు లేదా కేబుళ్లు ఉన్నాయేమో పరిశీలించండి. కెమెరాలను వాటి పవర్ సోర్స్ లకు లేదా రికార్డింగ్ పరికరాలకు అనుసంధానం చేయడానికి ఆ వైర్లను వాడుతుండవచ్చు.

**వైఫై నెట్ వర్క్ స్కానర్లు**

హోటల్ లో పబ్లిక్ వైఫై నెట్ వర్క్ లను వాడకండి. వైఫై నెట్ వర్క్ స్కానర్ ఉపయోగించి పరిసరాల్లోని వైఫై నెట్ వర్క్ లను స్కాన్ చేయండి. అనుమానాస్పద నెట్ వర్క్ లు ఏవీ లేవని నిర్ధారించుకోండి.

**వస్తువులను తాకి చూడండి**

అనుమానాస్పదంగా కనిపించే వస్తువులు లేదా కెమెరాలు దాచి ఉంచే అవకాశం ఉన్న పరికరాలను చేత్తో తాకి చూడండి. వాటి లోపల ఏమైనా డొల్లగా ఉంటూ శబ్దం వస్తోందేమో గమనించండి.

**లైట్లు ఆపేసి పరిశీలించండి**

గదిలో లైట్లు మొత్తంగా ఆఫ్ చేసి, ఎక్కడైనా చిన్నగా అయినా ఏమైనా మెరుస్తున్నట్టుగా లేదా పరావర్తనం చెందుతున్నట్టుగా ఉందా అన్నది పరిశీలించండి.

**నిపుణులను సంప్రదించండి**

గదిలో ఏమైనా అనుమానాస్పద వస్తువులు ఉన్నాయని అనుమానం వస్తే వెంటనే భద్రతా నిపుణులను పిలిచి గదిని ఆసాంతం తనిఖీ చేయించండి. తప్పుడు ఉద్దేశంతో పెట్టే కెమెరాలు, ఇతరాలు ఏవైనా బయటపడే అవకాశం ఉంటుంది.

## హైదరాబాద్ నుంచి బైక్ లపై సొంతూళ్లకు వెళుతున్న కోస్తాంధ్ర వాసులు

- సంక్రాంతికి సొంతూళ్లకు వెళుతున్న వలసజీవులు
- ఆర్టీసీ బస్సులు, స్పెషల్ రైళ్లలో కిటకిట
- ట్రావెల్స్ బస్సుల్లో అధిక చార్జీలు
- కార్లు లేని వాళ్లు కుటుంబాలతో బైక్ పైనే ప్రయాణం



హైదరాబాద్ పెన్ పవర్:హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై గత రెండ్రోజులతో పోల్చితే వాహనాల రద్దీ ఇవాళ కొంచెం తగ్గింది. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రధాన సెంటర్లలో స్వల్పంగా రద్దీ తగ్గుముఖం పట్టింది. చౌటుప్పల్ మండలంలోని పంతంగి టోల్ ప్లాజా వద్ద ఈ మధ్యాహ్నం వాహనాల రద్దీ ఓ మోస్తరుగా ఉంది.

కాగా, ఆర్టీసీ స్పెషల్ బస్సులు, ప్రత్యేక రైళ్లు క్రిక్కిరిసిపోయి ఉండడం, ట్రావెల్స్ బస్సుల్లో చార్జీలు మోత మోగుతుండడం, ప్రైవేటు వాహనాలకు అధికంగా చెల్లించాల్సి రావడం, సొంత కార్లు లేకపోవడం వంటి కారణాలతో... కోస్తాంధ్ర వలస జీవులు కుటుంబాలతో సహా బైక్ లపై సొంతూళ్లకు పయనమవుతున్నారు. హైదరాబాద్–విజయవాడ–కోల్ కతా జాతీయ రహదారులపై బైక్ ప్రయాణాలు పెరిగాయి. ఆయా రహదారులపై కార్ల కంటే బైకులు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఆ బైకులపై పిల్లాపాపలతో దంపతులు ప్రయాణిస్తున్న దృశ్యాలు ఎక్కువగా దర్శనమిస్తున్నాయి. హైదరాబాదు నుంచి ఏపీకి బైకులపై ప్రయాణించే కొందరిని మీడియా పలకరించగా, తగినన్ని ఆర్టీసీ బస్సులు లేకపోవడంతో బైకులపై వెళ్లాల్సి వస్తోందని చెబుతున్నారు.

కాగా, హైదరాబాద్–విజయవాడ హైవేపై నందిగా–ఐతవరం మధ్య రోడ్డును వెడల్పు చేస్తున్నారు. రోడ్డు పనుల కారణంగా వాహనాలు కిలోమీటర్ల మేర నెమ్మదిగా కదులుతున్నాయి. ప్రయాణానికి ఎక్కువ సమయం పడుతోందని వాహనదారులు అంటున్నారు.

## సంక్రాంతి అంటేనే స్వీట్లు హాట్లు- ఘుమఘుమలాడే వంటకాలతో కిటకిటలాడుతున్న మిఠాయి షాపులు





హైదరాబాద్ పెన్ పవర్:సంక్రాంతి వేళ తెలుగు లోగిళ్లన్నీ పిండి వంటలతో ఘుమఘుమలాడుతాయి. రకరకాల పిండివంటలు తయారు చేస్తుంటారు. కానీ ప్రస్తుతం బయటదొరికే పిండివంటలపైనే చాలా మంది ఆధారపడుతున్నారు. దీంతో విజయవాడలో దుకాణాలన్నీ కిటకిటలాడుతున్నాయి.మన పండుగలన్నీ ఆహ్లాదాన్ని పంచేవే. ముఖ్యంగా సంక్రాంతి మరీ మరీ ప్రత్యేకమైంది. ఆకాశంలో చుక్కలు నేల మీద రాలినట్లు వాటికి తీర్చిదిద్ది రంగురంగుల ముగ్గులు వేస్తారు మగువలు. వాటిని చూస్తుంటే అంతులేని ఆనందం కలుగుతుంది. మరోవైపు పతంగుల జోరు, డూడూ బసవన్నల హోరు ఆ సందడికి పిండి వంటల ఘుమాయింపులు తోడైతే ఇక చెప్పేదేముంది సంతోషాల వెల్లువే!సంక్రాంతి వేళ దూరప్రాంతాల్లో స్థిరపడిపోయిన వారు కూడా సొంతూళ్లకు వచ్చి వేడుకలు నిర్వహించుకుంటారు. ఇంటికి వచ్చేవారికి పిండి వంటలు తయారు చేసి వడ్డించేవారు. చిన్నా, పెద్ద అందరూ కలిసి పిండి వంటకాల తయారు చేసేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేదు.పిండి వంటలు చేసే వారు తక్కువైపోయారు. మార్కెట్లో దొరికే పిండి వంటలపైనే ఆధారపడుతున్నారు. నేతి అరిసెలు, చెక్కలు, నువ్వుల లడ్డూలు, కారబ్బూందీలు, కజ్జికాయలు, సకినాలు ఇలా పలు రకాల పిండివంటలు కొనుగోలు చేస్తున్నారు. దుకాణాల్లోనూ రుచికరమైన పిండివంటకాలు దొరుకుతున్నాయని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**ఊరూ వాడ సంక్రాంతి శోభ- సందడంతా చిన్నారులు, యువతదే**

బిజీ బిజీగా అరిసెలు చేస్తూ రంగురంగుల పిండివంటలు తయారు చేస్తున్న వారందరినీ చూస్తే పండగంతా అక్కడే అన్నట్టు కనిపిస్తుంది. కానీ ఇది విజయవాడలోని హోమ్‌మేడ్ పిండివంటల దుకాణం. ఇక్కడ అన్ని రకాల స్వీట్స్, హాట్ ఐటమ్స్‌తో సహా కావాల్సిన ఆర్డర్లు తీసుకుని వాళ్ల కళ్లముందే తయారు చేయటం వీరి ప్రత్యేకత. కావాల్సినవన్నీ అందుబాటులో ఉన్నందున దుకాణాలపైనే ఆధారపడుతున్నామని కొనుగోలుదారులు అంటున్నారు.కొనుగోలుదారుల అభిరుచికి అనుగుణంగా వివిధ రకాల పిండివంటలను వ్యాపారులు తయారు చేయిస్తున్నారు. విదేశాల్లో స్థిరపడ్డ వారు సైతం ఆర్డర్లు పెట్టి మరీ కొనుగోలు చేస్తున్నారు. గత ఏడాది కంటే ఈ ఏడాది పిండి వంటలకు డిమాండ్ పెరిగిందని దుకాణ యజమానులు చెబుతున్నారు.

# తిరుమలలో రద్దీ ఒక్కసారిగా పెరిగిందిగా.. వైకుంఠ ద్వారదర్శనానికి?

**హైదరాబాద్ పెన్ పవర్:**తిరుమలలో భక్తుల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. వైకుంఠ ద్వార దర్శనం కూడా ఉండటంతో అత్యధికసంఖ్యలో భక్తులు వచ్చారు. తిరుమల శ్రీవారి దర్శనానికి చాలా సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. అయితే వైకుంఠ ద్వార దర్శనానికి టిక్కెట్లు కొనుగోలు చేసిన వారందరికీ దర్శనం కల్పిస్తామని, భక్తులు సహకరించాలని టీటీడీ అధకారులు కోరుతున్నారు. ముందుగానే టిక్కెట్లు అన్నీ హాట్ కేకుల్లా అమ్ముడు కావడంతో వారంతా తమకు నిర్దేశించిన తేదీన తిరుమలకు వచ్చి స్వామి వారిని దర్శించుకుంటున్నారు.




**అన్నీ రద్దు చేసినా...**

అదే సమయంలో మూడు వందల రూపాయల టిక్కెట్ల దర్శనాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం నిలిపేసింది. ఆర్జిత సేవలను కూడా నిలిపేసింది. కేవలం వైకుంఠ ద్వార దర్శనాలను మాత్రమే అవకాశం కల్పించింది. ఇక సర్వదర్శనం క్యూ లైన్ లో టిక్కెట్లు లేని భక్తులు కూడా స్వామి వారిని వైకుంఠ ద్వార దర్శనం చేసుకునేందుకు తరలి రావడంతో ఒక్కసారిగా తిరుమలలో రద్దీ పెరిగింది. తిరుమలలో వీధులన్నీ భక్తులతో నిండిపోయాయి. గోవింద నామస్మరణలతో మారుమోగిపోతున్నాయి.

**హుండీ ఆదాయం...**

తిరుమల వస్తే ఎంతో పుణ్యమని భావిస్తారు. ఆరోజు వెంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే మంచిదని భావించి ఎక్కువ మంది తరలివస్తారు. వైకుంఠ ద్వార దర్శనానికి సంబంధించి భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. వైకుంఠ ద్వార దర్శనాలు ఈ నెల 19వ తేదీ వరకూ కొనసాగనున్నాయి. నిన్న తిరుమల వెంకటేశ్వరస్వామిని 53,013 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 13,283 మంది భక్తులు తమ తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం 4.43 కోట్ల రూపాయలు వచ్చిందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు.

# పాకిస్తాన్ జాక్ పాట్.. బయటపడ్డ బంగారు నిల్వాలు..




**హైదరాబాద్ పెన్ పవర్:**తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్తాన్ జాక్ పాట్ కొట్టింది. ఈ దేశ ఆర్థిక ఇబ్బందులను కొంతలో కొంతైనా తగ్గించే శుభవార్త ఆదేశానికి అందింది. సుమారు రూ.18 వేల కోట్ల రూపాయలు విలువచేసే బంగారు నిల్వాలను నదిలో గుర్తించారు.

పాకిస్థాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్ ఆటోక్ జిల్లాలో ఉన్న సింధూ నదిలోయలో భారీగా బంగారం నిల్వలను గుర్తించారు. దాదాపు 32.6 టన్నుల బంగారం నిల్వాలు ఉన్నాయని, వీటి విలువ సుమారు రూ.18 వేల కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేస్తున్నారు. జియో లాజికల్ సర్వే ఆఫ్ పాకిస్తాన్ (జిఎస్పి) కూడా ఆ వివరాలను ధ్రువీకరించింది. ఈ వార్త ప్రస్తుతం పాకిస్థాన్‌లోని ప్రజలను ఆనందానికి గురి చేస్తోంది. పాకిస్తాన్ ప్రస్తుతం తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటుంది.ఒకవైపు నిత్యావసర ధరలు పెరుగుదల, మరోవైపు ఇంధన ధరలు భారీగా పెరగడంతో ప్రజల జీవనం భారంగా మారింది. మరోవైపు వరుస ఉగ్రవాద దాడులతో ఎంతో మంది ప్రజలు, సైనికులు, భద్రతా సిబ్బంది ప్రాణాలు కోల్పోయారు. ఇటువంటి పరిస్థితుల్లో ఆర్థికంగా చేయూతను ఎవరు అందిస్తారా.? అని ఎదురుచూస్తున్న పాకిస్తాన్ కు బంగారు నిల్వాలు లభ్యం కావడం ఈ ఇబ్బందులను కొంత వరకు తగ్గించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.ఒకరకంగా చెప్పాలంటే బంగారు నిల్వాలు బయటపడ్డాయన్న వార్త భవిష్యత్తుపై పాకిస్తాన్ కు కొత్త ఆశలను రేకెత్తించినట్లు అయిందని చెబుతున్నారు. ఈ బంగారు నిల్వాలు వెలికితీత ప్రక్రియ మొదలైతే పాకిస్తాన్ ఆర్థిక వ్యవస్థకు కొత్త రెక్కలు తొడిగేందుకు ఆస్కారం ఉంటుందని చెబుతున్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ పై ఉన్న అప్పుల భారాన్ని తగ్గించుకునేందుకు బాటలు పడతాయని నిపుణులు పేర్కొంటున్నారు. పాకిస్తాన్ కరెన్సీ విలువ కొంతమేర బలోపేతం అవుతుందని చెబుతున్నారు. నిత్యవసర వస్తువుల ధరలు దిగొచ్చి సామాన్య ప్రజలకు ఊరట లభించే అవకాశం ఉంది.

తాజాగా బంగారు నిలువలు లభించాయన్న విషయాన్ని లాజికల్ సర్వే ఆఫ్ పాకిస్తాన్ ధ్రువీకరించింది. ఆటోక్ జిల్లాలోని సింధు నదిలో బంగార నిల్వాలను వెలికి తీసే ప్రక్రియను ప్రారంభించడంపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టామని పంజాబ్ ప్రావిన్స్ గనుల శాఖ మంత్రి ఇబ్రహీం హసన్ మురాద్ ప్రకటించారు. 32 కిలో మీటర్ల పరిధిలో బంగారం నిలువలు విస్తరించి ఉన్నాయని ఆయన వెల్లడించారు. పంజాబ్ ప్రావిన్స్ ఖైబర్ ఫంక్తూన్ ఖ్వా ప్రావిన్స్ పరిధిలోని పలు ఇతర ప్రాంతాల్లో కూడా బంగారం నిలువలను గుర్తించినట్లు వెల్లడించారు.పెసావర్ బేసిన్, మర్ధాన్ బేసిన్లలో సైతం బంగారు నిలువలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో అక్రమ మైనింగ్ పై నిషేధం అమలవుతుందని ఇబ్రహీం హాసన్ తెలిపారు. ప్రభుత్వం ఆధ్వర్యంలోనే బంగారు గనుల్లో మైనింగ్ జరుగుతుందని స్పష్టం చేశారు. సింధూ నది పాకిస్తాన్ మీదుగా ప్రవహించి హిమాలయాల్లోకి చేరుకుంటుంది. సింధూ నది హిమాలయాలు దిగున టెక్టోనిక్ ప్లేట్ల కదలికలు ఎక్కువగా ఉంటాయి. ఆ చర్యలు వల్లే అక్కడ బంగారం అణువులు ఏర్పడుతుంటాయి. అవి సింధు నది ప్రవాహం ద్వారా పాకిస్తాన్లోని నదీ పరివాహక ప్రాంతం పరిధిలో వ్యాప్తిస్తుంటాయి. వందల ఏళ్ల తరబడి నిరంతరాయంగా సింధు నది ప్రవాహం జరిగే ఫలితంగా ఈ బంగారం అణువులన్నీ నది లోయలో పలుచోట్ల పేరుకుపోయినట్లు తెలుస్తోంది. వీటిని వీలైనంత త్వరగా వెలికి తీసేందుకు పాకిస్తాన్ ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. ఏది ఏమైనా ఈ బంగారు నిల్వాలు పాకిస్తాన్ ఆర్థిక అతిగాథలను మార్చేస్తుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఐదేళ్లుగా ఆ అథ్లెట్ పై 60 మంది లైంగిక వేధింపులు



**హైదరాబాద్ పెన్ పవర్:** కేరళలో ఒక సంచలన అంశం వెలుగు చూసింది. విన్నంతనే ఉలిక్కిపడేలా చేయటమే కాదు.. మరీ ఇంత దారుణమా? అన్న రీతిలో ఉన్న ఒక అకృత్యం బయటకు వచ్చింది. గడిచిన ఐదేళ్లలో దాదాపుగా 60 మంది పద్దెనిమిదేళ్ల క్రీడాకారిణిపై జరిపిన లైంగిక అకృత్యాల వైనం వెలుగు చూసింది. ఇటీవల శిశు సంక్షేమ కమిటీ నిర్వహించిన కౌన్సెలింగ్ లో ఆమె ఓపెన్ అయి.. తన ఆవేదనను పంచుకోవటంతో దారుణ ఉదంతాలు బయటకు వచ్చాయి. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళితే..పదమూడేళ్ల క్రితం బాధితురాలు తొలిసారి లైంగిక వేధింపులకు గురైనట్లుగా పేర్కొన్నారు. పొరుగింట్లో ఉన్న ఒక వ్యక్తి తనను కొండల్లోకి తీసుకెళ్లి.. స్నేహితులతో కలిసి అత్యాచారానికి పాల్పడినట్లుగా పేర్కొంది. ఆ తర్వాత పలువురు కోచ్ లు.. తోటి ఆటగాళ్లు పలుమార్లు లైంగికంగా వేధింపులకు పాల్పడినట్లుగా తెలిపింది.

ఇన్నాళ్లు భయంతోనే ఈ విషయాల్ని బయటపెట్టకుండా ఉన్న ఆమె.. తాజాగా తాను ఎదుర్కొన్న అకృత్యాలను వెల్లడించింది. ఆమె మాటలతో స్పందించిన పోలీసులు ఇప్పటివరకు ఆమెపై లైంగిక వేధింపులకు గురి చేసిన 62 మంది అనుమానితుల్ని గుర్తించారు.

వీరిలో 40 మందిపై పోక్సో.. ఎస్సీ.. ఎస్టీలపై దురాగతాల నిర్మాలన చట్టాల కింద కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారం ఇప్పుడా రాష్ట్రంలో సంచలనంగా మారింది. ఈ వ్యవహారానికి సంబంధించి ఇప్పటికే ఒక మైనరు బాలుడితో సహా పదిహేను మంది నిందితుల్ని అరెస్టు చేశారు. ఈ వ్యవహారం ఇప్పుడు కేరళలో పెను సంచలనంగా మారింది.

# దానం ఇలాంటి కామెంట్స్ మరోసారి చేసి?



**హైదరాబాద్ పెన్ పవర్:**మరోసారి ఎమ్మెల్యే దానం కీలక వ్యాఖ్యలు చేశారు. తాను ఏది మాట్లాడినా సంచలనం అవుతుందన్నారు. ఫార్ములా-ఈ రేస్‌తో హైదరాబాద్ ఇమేజ్ పెరిగింది. కానీ అవినీతి జరగ లేదని తాను చెప్పలేదని దానం నాగేందర్ అన్నారు. తానేమీ కేటీఆర్‌కు క్లీన్ సర్టిఫికెట్ ఇవ్వలేదన్నారు. ఫార్ములా ఈ కార్ రేస్‌పై కేటీఆర్ తన సలహా తీసుకున్నారని తెలిపారు. తన అభిప్రాయం మాత్రమే అప్పుడు చెప్పానని అన్నారు. తాను ఫైటర్‌ను ఉప ఎన్నిక వచ్చినా భయపడనని అన్నారు. అయితే ఈ రేట్లు చూసి కొనాల్సిందే హైడ్రాపై కూడా... హైడ్రాపై కూడా తన వ్యాఖ్యల్లో మార్పు ఉండబోదని దానం అన్నారు. హైడ్రాపై ప్రభుత్వం మరోసారి ఆలోచించాలని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కోరారు. మూసీ ప్రక్షాళన అంశంపై బీజేపీ నేతలు ఒక్క రోజు నిద్ర చేశారని, మూసీ నిద్రకు ముందే ఏసీలు పెట్టించుకుని వెళ్లారని తెలిపారు. నిర్వాసితుల ఇళ్లలో కాకుండా బయట నుంచి తెచ్చిన టిఫిన్ కిషన్‌రెడ్డి తిన్నారని తెలిపారు. కంటితుడుపుగా బీజేపీ నేతలు మూసీ నిద్ర చేశారని దానం నాగేందర్ అన్నారు.

# గుడ్ న్యూస్.. రైతుభరోసా గైడ్ లైన్స్ ఇవే.. విడుదల చేసిన ప్రభుత్వం

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా నిధులను ఈ నెల 26వ తేదీ నుంచి రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారు. ఇటీవల జరిగిన కలెక్టర్ల సమావేశంలోనూ రైతు భరోసా నిధులకు సంబంధించి వారికి రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. అందుకు అవసరమైన నిధులను సిద్ధం చేయాలని కూడా ఇప్పటికే అధికారులను ఆదేశించారు. త్వరలోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ కానున్నాయి. అయితే ఇప్పటి వరకూ అనేక రకాలుగా రైతు భరోసా నిధుల విడుదలపై ప్రచారం జరిగింది. అయితే ఆ ప్రచారాన్ని కొట్టివేస్తూ రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు భరోసా పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను విడుదల చేసింది.

**భూభారతిలో నమోదయిన...**

భూభారతిలో నమోదయిన వ్యవసాయ భూములకు మాత్రమే రైతు భరోసా నిధులను విడుదల చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 26వ తేదీ నుంచి పన్నెండు వేల రూపాయల రైతు భరోసా




నిధులను జమ చేస్తామని చెప్పడంతో తొలి విడత కింద ఆరు వేల రూపాయల నిధులను విడుదల చేయనున్న సంగతి తెలిసిందే. వ్యవసాయ యోగ్యమైన భూములన్నింటికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. దాదాపు 1.60 కోట్ల ఎకరాల వ్యవసాయ భూమి ఉందని చెప్పడంతో ఈ నెల 26వ తేదీ నుంచి విడతల వారీగా రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులను జమ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఎకరాకు పన్నెండు వేల రూపాయలు ప్రభుత్వం చెల్లించనుంది.

**వాటికి మాత్రం లేదు...**

సాగుకు యోగ్యం కాని భూములకు మాత్రం ఈ పథకం వర్తించదని మార్గదర్శకాల్లో ప్రభుత్వం స్పష్టంగా పేర్కొంది. భూ విస్తీర్ణం ఆధారంగా రైతులకు ఈ పథకాన్ని వర్తిస్తారు. గత ప్రభుత్వం పదివేల రూపాయలు మాత్రమే ఇచ్చిందని, ఈ ప్రభుత్వం పన్నెండు వేల రూపాయలు చెల్లిస్తామని తెలిపింది. సాగు చేయకపోయినా అది వ్యవసాయ యోగ్యమైన భూమి అయితే మాత్రం రైతు భరోసా నిధులు అందుతాయని పేర్కొంది. అంటే గత ప్రభుత్వంలో మంజూరు చేసిన వారికి అందరికీ ఈ పథకం వర్తిస్తుందనే చెప్పాలి. అయితే దీనికి సంబంధించిన ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరించడానికి కలెక్టర్లకు బాధ్యతలను అప్పగించారు. కలెక్టర్లే పూర్తిగా విచారించి పథకం అమలుకు కృషి చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

# సంక్రాంతికి ఈ స్వీట్లు తినకపోతే ఇక వేస్టే... అలా ఉంటాయ్ మరి

**హైదరాబాద్ పెన్ పవర్:**సంక్రాంతి అంటే కేవలం ముగ్గులు... గంగిరెద్దులు మాత్రమే కాదు. స్వీట్లు. రైతులకు పంట చేతికొచ్చే సమయం కావడంతో ప్రతి ఇంటా ఘుమఘుమలు ముక్కుపుటాలను అదరగొడుతాయి. ఏ ఇంట చూసినా స్వీట్ల తయారీతో పొయ్యిలు నిత్యం వెలిగిపోతుంటాయి.ఇంటికి వచ్చే బంధువుల కోసం, దూర ప్రాంతాల ఉన్న వారి కోసం ప్రత్యేకంగా తయారు చేసి మరీ ఈ సంక్రాంతి పండగకు రాని వాళ్లకు కూడా స్వీట్లను పంపడం సంప్రదాయంగా వస్తుంది. అయితే శీతాకాలంలో తయారు చేసే ఈ స్వీట్లకు ఒక ప్రత్యేకత కూడా ఉంది. ఇందులో ఆరోగ్య రహస్యాలు కూడా ఇమిడి ఉంటాయని పెద్దలు చెబుతారు. అందుకే సంక్రాంతి పండగ కోసం ప్రత్యేకించి కొన్ని రకాల స్వీట్లను మాత్రమే తయారు చేస్తారు.




**అరెసెలు అదిరిపోతాయి...**

దేని రుచి దానిదే. ఆ స్వీట్ పేరు ఉంటేనే నోట్లో నుంచి లాలాజలం ఊరిపోతుంది. సంక్రాంతికి ప్రత్యేకంగా తయారు చేసే స్వీట్లలో ప్రధానమైదని అరిసెలు. అనేక రకాలుగా అరెసెలను తయారు చేస్తారు. బెల్లంతో తయారు చేసిన అరిసెలను ఎక్కువ మంది ఈ సంక్రాంతికి తయారు చేస్తారు. అరిసెలు లేని సంక్రాంతి పండగ ఏ ఇంటా ఉండదు. ఆంధ్రప్రదేశ్ లో అరిసెలను తయారు చేయడం పండగకు ముందు పది రోజుల నుంచే ప్రారంభిస్తారు. బియ్యాన్నిరోట్లలో దంచి ఒకప్పుడు అరిసెల కోసం బియ్యపు పిండిని తయారు చేస్తారు. ఆతర్వాత అందులో బెల్లాన్ని కలుపుతారు. బెల్లం పాకం పట్టి అందులో నువ్వులను కూడా జోడించి నూనెలో వేయించి తయారు చేస్తారు. అరెసెలు ఆరోగ్యానికి మంచిదంటారు. రక్తాన్ని శుభ్రంచేయడమే కాకన్నుండా బెల్లం కావడంతో ఐరన్ కూడా శరీరానికి పుష్కలంగా లభిస్తుందని పెద్దలు చెబుతారు.

**సున్నుండలు.. జంతికలు...**

ఈ సంక్రాంతికి తయారయ్యే మరో ప్రత్యేక వంటకం సున్నుండలు. ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో ఈ వంటకం ప్రతి ఇంటా కనిపిస్తుంది. మినపప్పు, నెయ్యి,బెల్లంతో దీనిని తయారుచేస్తారు. మినుములు శరీరానికి శక్తిని అందిస్తాయి. అలాగే బెల్లం కూడా ఐరన్ అందించడంతో శీతాకాలంలో అదీ సంక్రాంతి వేళ ఈ పిండి వంటకం కూడా ప్రత్యేకమే.ఇక సంక్రాంతికి తయారు చేసే జంతికలు కూడా ప్రత్యేకత సంతరించుకున్నాయి. తప్పనిసరిగా ప్రతి ఇంట్లోనూ సంక్రాంతి వేళ ఈ జంతికలు కనిపిస్తాయి. బియ్యం, పెసరపప్పు, శనగపిండి, ఉప్పు, కారంతో దీనిని తయారు చేస్తారు. అరిసె తిన్న తర్వాత ఖచ్చితంగా జంతికలు తినాల్సిందే. ఎందుకంటే ఇందులో వాము ను కూడా కలుపుతారు కాబట్టిసులువగా జీర్ణం అవుతుంది. కారంగా, ఉప్పగా ఉండే ఈ జంతికలు ప్రత్యేక రుచిని కలిగి ఉండటంతో ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సాయంత్రం వేళ దీనిని నోట్లో వేసుకుని తీరాల్సిందే. అందుకే సంక్రాంతి వేళ కేవలం కోడిపందేలు మాత్రమే కాదు.. పసందైన రుచులు కూడా. అందుకే సంక్రాంతి అంటేనే స్పెషల్ స్వీట్స్ అని చెప్పక తప్పదు.

# ఇవేమి రేట్లు రా బాబూ.. సంక్రాంతి పండగ ఇక్కడే కనపడుతుందిగా?




**హైదరాబాద్ పెన్ పవర్:**సంక్రాంతి పండగ కోసం హైదరాబాద్ నగరం నుంచి లక్షలాది మంది ప్రజలు సొంతూళ్లకు బయలుదేరారు. నిన్నటి నుంచి రైళ్లు, బస్సులు, విమానాలు, సొంత కార్లు ఇలా ఎవరికి తోచిన విధంగా.. ఎవరికి అందుబాటులో ఉన్న వెసులుబాటుతో ప్రయాణమయ్యారు. ఇక జాతీయ రహదారిపై నేడు కూడా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయి. నిన్న ఒక్కరోజే విజయవాడ వైపు జాతీయ రహదారిపై యాభై వేల వాహనాలు వెళ్లాయని చెబుతున్నారు. ఈరోజు కూడా అదే స్థాయిలో రద్దీ ఉంటుందని భావించిన టోల్ ప్లాజా నిర్వాహకులు విజయవాడ వైపు వెళ్లే దారిలో పది గేట్లను ఏర్పాటు చేశారు. ఫాస్టాగ్ సౌకర్యం ఉన్నప్పటికీ టోల్ ప్లాజాలవద్ద ఆలస్యమవుతుంది.

**ప్రయివేటు బస్సుల యాజమాన్యం**

ఇక ప్రయివేటు బస్సుల యాజమాన్యం ముక్కుపిండి వసూలు చేస్తుంది. ఆర్టీసీ అధికారులు అదనపు ఛార్జీల పేరిట యాభై శాతం ధరలను పెంచి వసూలు చేస్తుండగా, ప్రయివేటు బస్సు యజమానులు ఒక అడుగు ముందుకేసి ఎనభై శాతం వరకూ ఛార్జీలను పెంచారు. సాధారణంగా విజయవాడకు మామూలు రోజుల్లో వెయ్యి రూపాయల టిక్కెట్ ఉంది. ఇప్పుడు విజయవాడకు రెండు నుంచి మూడు వేల రూపాయలు ఛార్జీలను వసూలు చేస్తున్నారు. విశాఖకు అయితే ఆరు వేల రూపాయలు వరకూ వసూలు చేస్తున్నట్లు తెలిసింది. విజయవాడ నుంచి విశాఖకు వెళ్లేందుకు కూడా నాలుగు వేల రూపాయలు వసూలు చేస్తున్నారని ప్రయాణికులు లబోదిబో మంటున్నారు. ఇలా ప్రయివేటు బస్సుల యాజమాన్యం దోపిడీకి తెరతీసినా ఆర్టీఏ అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలున్నాయి.

**విమాన ఛార్జీలు కూడా...**

దీంతోపాటు విమాన ఛార్జీలు కూడా భారీగా పెరిగాయి. సంక్రాంతి పండుగ కోసం ప్రజలంతా పెద్ద ఎత్తున సొంతూళ్లకు వెళ్లేందుకు కొందరు విమానాల ద్వారా వెళుతున్నారు. ముందుగా బుక్ చేసుకోకుండా అప్పటికప్పుడు బుక్ చేసుకుంటే విమాన ఛార్జీలు కూడా తడిసి మోపెడవుతున్నాయి. రైళ్లు, బస్సు టిక్కెట్లు ముందుగానే బుక్ అయిపోవడంతో విమానాలను కొందరు ఆశ్రయిస్తున్నారు. మామూలు రోజుల్లో హైదరాబాద్, బెంగళూరు టికెట్ ధర మూడు వేల నుంచి నాలుగు వేల రూపాయల వరకు ఉంటుంది. కానీ ఇప్పుడు టికెట్ ధర 18 వేలక్కు పెరిగింది. అయినా సంక్రాంతికి వెళ్లాలని భావించేవారు విమానంలోనైనా వెళ్లి పండగను జరపుకునేందుకు సిద్ధమయ్యారు.